Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శుక్రవారం, 14 జూన్ 2024 , పేజీలు : 03



## అధ్వానంగా మారిన కామారెడ్డి బస్టాండ్



కామారెడ్డి అర్బన్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 13

చినుకు పడితే చిత్తడే అన్నట్టు మారింది కామారెడ్డి బస్టాండ్. ఏ చిన్న వర్షం పడిన బస్ స్టాండ్ లో నీరు నిల్వ ఉంటుంది ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది. దుర్వాసన వస్తుంది. గత 8 రోజుల నుండి ఉచిత మరుగుదొడ్ల సమస్య ఉందని అంటున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. దీని పూర్తి సమాచారం అడిగితే చెప్పడం లేదు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి

### సిఐ రవీందర్ నాయక్ ఎస్ఐ మహేష్ శాలువాతో సన్మానం

ఎల్లారెడ్డి, 13 జూన్, సూర్య మేజర్ న్యూస్



ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బంది అయిన సంపత్, రాధాకృష్ణ, రాము, మహేష్ , లను గురువారం నాడు సిఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్ శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం సిఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను చేస్తున్న వారికి బదిలీలు తప్పవని, ఎక్కడికి వెళ్ళినా ఉద్యోగం చేయవలసిందిగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ యస్ ఐ సిద్ధికి , నర్సింగ్ రావు తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఈ నెల 20 న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 13

పిల్లలలో నట్టల నివారణకు ఈ నెల 20 న 14 వ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ., నులి పురుగులు ఉన్నట్లయితే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి వంటి వాటితో బాధపడతారని అన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో పేద పిల్లలు చెప్పులు లేకుండా నడవడం వల్ల వచ్చే అవకాశముందని అన్నారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు 2,50,254 పిల్లలున్నారని గుర్తించడం జరిగిందని, వారికి నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 20 న ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నామన్నారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర, రెండు నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్రను నలిపి ఇవ్వాలని, 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు చప్పరించేలా వేయించాలని అధికారులకు తెలిపారు. ఈ మందులు వేసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని, మధ్యాహ్న భోజనం చేసిన తరువాత పిల్లలు మాత్ర వేసుకునేలా అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఏదేని కారణం చేత ఆ రోజు తప్పిపోయిన పిల్లలకు ఈ నెల 27 న మాప్ అప్ కార్యక్రమాన్ని నిర్వహించి మాత్రలు అందించాలని అన్నారు. అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో ఏ ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలు వేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుండి వచ్చిన వారికి సైతం ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు వేయించాలని, ఎట్టి పరిస్థితులలో మాత్రలు ఇంటికి తీసుకెళ్లేందుకు అనుమతించకుండా చూడాలని, ఇందుకు ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మాత్రలు వేసుకున్న తర్వాత పిల్లలకు తాగునీటిని అందించాలన్నారు. ప్రభుత్వం అందించే ఆల్బెండజోల్ మాత్రలు చాలా శ్రేష్ఠమైనవని, ఒక్క నులిపురుగు నివారణకే గాక ఎలాంటి ఇన్ఫెక్షన్ లు రాకుండా ఈ మాత్ర పనిచేస్తుందని అన్నారు. ఇట్టి మాత్రలు వందశాతం పిల్లలు వేసుకునేలా జూన్ 20 న అందరు పిల్లలు పాఠశాలలు, కళాశాలలకు వచ్చేలా క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా పర్యటించి పర్యవేక్షణ చేయాలన్నారు. అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. ఇట్టి కార్యక్రమంపై గ్రామ, మునిసిపల్ స్థాయిలో టాం టాం ద్వారా ప్రచారం చేయాలని, డిపిఓ, మునిసిపల్ కమీషనర్లను సూచించారు. పిల్లలు నులిపురుగుల బారిన పడకుండా ఉండేందుకు శుభ్రమైన నీటిని తాగడం, ఆహారంపై ఈగలు, దోమలు ఆడకుండా సరైన ఆహారాన్ని తీసుకునేలా చేయడం, భోజనం చేసే ముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను శుభ్రంగా ఉపయోగించుకోవడం, బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన లాంటివి చేయకుండా ఉండేలా ప్రజలలో, పిల్లలలో అవగాహన కల్పించాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రధానంగా జిల్లా సంక్షేమ అధికారి, విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలలు, కళాశాలలకు నులిపురుగుల నివారణ దినోత్సవం పై సమాచారాన్ని పంపడమే కాకుండా మాత్రలు వేయించే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చంద్రశేఖర్, యెన్ సిడి ప్రోగ్రాం అధికారి శిరీష, డిపిఓ శ్రీనివాస్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి దయానంద్, గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా సంక్షేమాధికారి బావయ్య, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, డీఈఓ, మెప్మా, మునిసిపల్ శాఖల నుండి ప్రతినిధులు, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : డి ఎల్ పి ఓ

బిక్కనూర్, జూన్ 13, సూర్య మెజార్ న్యూస్:

మిషన్ భగీరథ సర్వేను మండలంలో పకడ్బందీగా నిర్వహించాలని డిఎల్పిఓ శ్రీనివాస్ మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని జంగంపల్లి, బిక్కనూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా లేదా వస్తే ఇంట్లో ఎంతమంది భగీరథ నీటిని ఉపయోగిస్తున్నారు. ఏంటి యజమాని వివరాలను సేకరించాలని ఆయన సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. పన్నులకు సంబంధించిన ప్రతి రసీదును పొందుపరచాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, బిక్కనూర్ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, జంగంపల్లి పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు సిబ్బంది ఉన్నారు.





# నాగన్న కుంటకు వెళ్లే దారిని కబ్జా చేసిన పప్పు విశ్వనాథం.

## కలెక్టర్ ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు, పోలీసు శాఖ సహాయంతో కంచే తొలగింపు.



ఎల్లారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 13

ఎల్లారెడ్డి శివారులోని నాగన్న కుంట కు వెళ్ళే దారిని పప్పు విశ్వనాథం కబ్జా చేసి, దారి లేకుండా కంచే వెయ్యడంతో నాగన్న కుంట కింది ఆయకట్టు కు వెళ్లేందుకు రైతులకు దారి లేకపోవడంతో నీటి పారుదల శాఖ మరియు రెవెన్యూ అధికారులకు ఆయకట్టు రైతులు ఫిర్యాదు చేయగా నీటి పారుదల శాఖ అధికారులు, పోలీస్ శాఖ సాయంతో గురువారం కంచెను తొలగించారు. అనంతరం కుంటను పరిశీలించి అక్కడ నాగన్న కుంట ఆనవాళ్లు ఉన్నట్లు కని పెట్టి ,ఆధారాలను జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలపడంతో స్పందించి వెంటనే కంచేను తొలగించి, దారిని ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఇరిగేషన్ అధికారులు, పోలీసుల సహాయంతో వెళ్లి నీటి పారుదల శాఖ సిబ్బంది తో కంచెను తొలగించారు. అనంతరం నీటి పారుదల శాఖ అధికారి ఏఈ శ్రీకాంత్ మాట్లాడుతూ., కలెక్టర్ ఆదేశాలతో కంచెను తొలగించామని, రైతులకు తమ తమ పొలాల వద్దకు చేరుకునే విధంగా దారి ఏర్పాటు చేశామని, త్వరలో రెవెన్యూ అధికారులతో కలిసి జాయింట్ సర్వే నిర్వహించి కంచె వేసినందుకు చట్ట రీత్య తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అలాగే నీటిపారుదల శాఖకు సంబంధించిన చెరువులు, కుంటలు ఎవరైనా కబ్జాకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆయన వెంట సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ మరియు పోలీసులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు చదువే ఆయుధం

## ఎంపీపీ గరీబున్నీసా బేగం

లింగంపేట్, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్

చదువుతోనే ప్రతి సమస్య పరిష్కరించు కోవచ్చని లింగంపేట్ ఎంపీపీ గరీబున్నీస బేగం అన్నారు. ఆమె గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్, జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్,విద్యాధికారి రామస్వామి,ఐకెపి ఏపిఎం చామంతుల శ్రీనివాస్,ఉన్నత పాఠశాల హెచ్ఎం శోభారాణి,ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు సూరయ్య,ఐకెపి సిసిలు మేయర్,గంగరాజు, అధ్యాపక బృందం,ఏపీసి చైర్మన్లు,సభ్యులు, వివోఏలు అశోక్,కవిత, మమత,కవితలు పాల్గొన్నారు.



# ఎంపి సురేష్ శెట్కార్ కు సన్మానం



పిట్లం, సూర్య మేజర్ న్యూస్, జూన్ 13 :

జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్ ను హైద్రాబాద్ లోని ఆయన స్వగృహంలో గురువారం కామారెడ్డి జిల్లా వీర శైవ లింగాయత్ కార్యదర్శి, పెద్ద కొడప్ గల్ మండల నాయకులు మల్లప్ప పటేల్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. లింగాయత్ లను ఓబీసీ లో చేర్చడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాయత్ సమాజానికి ఎంపి షెట్కార్ చేసిన సేవలు మరువలేమన్నారు. ఆయన కృషివల్లనే 2009లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజ శేఖర్ రెడ్డి లింగాయత్ లను బీసీలో చేర్చారని తెలిపారు. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి లింగాయత్ ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ నాయకులు సంతోష్ పటేల్, ఆకాష్ పటేల్, పవన్ దేశాయ్ పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

బిక్కనూర్, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్:

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ఆకుల నర్సింలు (56) అనే వ్యక్తి చేపలు పట్టేందుకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న బొబ్బిలి చెరువుకు వెళ్లాడు. రాత్రి వరకు నర్సింలు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం ఎంత వెతికినా రాకపోవడంతో గురువారం ఉదయం స్థానిక చెరువు లో శవం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని బయటకు తీసి పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి, మృతుని భార్య కిష్టవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.



# టోల్ చార్జీలు పెంపు సరికాదు. వెంటనే చ లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

## మండల రైతు బంధు మాజీ సమితి అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 13

కేంద్ర ప్రభుత్వం టోల్ గేట్ చార్జీలు మూడు నుంచి ఐదు శాతం పెంచడం శోచనీయమని మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు అంకన్న గారి నాగరాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని టోల్ చార్జీల పెంపును వాయిదా వేసి, కేంద్రం ఎన్నికల ముగియడంతో ఈనెల మూడు నుంచి టోల్ చార్జీలను పెంచుతూ ఆదేశాలు జారీ చేయడం సమంజసం కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ది పొందడానికి ఎన్నికల వరకు వేసి ఉండి చివరి దశ ఎన్నికలు పూర్తయిన వెంటనే వినియోగదారులు రుసుము రేట్లు పెంచడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. టోల్ చార్జీల పెంపుతో రవాణా రంగంపై ముఖ్యంగా రైతులపై పెను భారం పడుతుందన్నారు. సామాన్య ప్రజలపై భారం పడుతోందని, మళ్లీ టోల్గేట్ చార్జీలు పెంచడం మరింత భారం పడి రవాణా చేసే నిత్యవసర వస్తువుల ప్రతి వస్తువు చార్జీలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి, పెంచిన టోల్ గేట్ చార్జీలను సత్వరమే ఉప సంహరించు కోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ ఉపసంహరించుకొని ఎడల కామారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లింగంపేటలో ద్విచక్ర వాహనం చోరీ

లింగంపేట్, జూన్ 13, సూర్య మేజర్ న్యూస్

లింగంపేట్ మండల కేంద్రంలో షాపు ముందు పెట్టిన ద్విచక్ర వాహనం చోరికి గురైందని బాధితుడు గడ్డం ప్రవీణ్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తన దీపక్ ఫోటో స్టూడియో ముందు బుధవారం రాత్రి 10:30 గంటల ప్రాంతంలో టీఎస్ 17 బి 5176 నెంబర్ గల ద్విచక్ర వాహనం పెట్టి పనులు ముగించుకుని 30 నిమిషాలకు బయటకు వచ్చి చూడగా తన ద్విచక్ర వాహనం కనిపించలేదన్నారు. చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించక పోవడంతో రాత్రి 11 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్లో వివరాలు తెలిపామన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ...

రుద్రూర్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 13

రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గల ఎంపీయుపిఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అక్కపల్లి సుజాత నాగేందర్, జడ్పిటిసి నారోజీ గంగారాం, గ్రామ మాజీ సర్పంచ్ బాపూజీ లింగం, ఏపిపిసి చైర్మన్, హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాలుకి రాజ్ భవన్ నుండి ఆహ్వానం

### నేడు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ రక్తదాత పురస్కారం.

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూన్ 13

ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని రాజభవన్ నుండి రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలుకు 73 సార్లు రక్తదానం చేయడమే కాకుండా, తలసీమియా చిన్నారుల కోసం 2036 యూనిట్ల రక్తాన్ని సంవత్సర కాలంలోనే సేకరించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ ద్వారా ఈ రోజు అవార్డును అందుకోవడానికి ఆహ్వానించడం జరిగింది. ఈ పురస్కారానికి ఎంపిక కావడానికి సహకరించినటువంటి రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, చైర్మన్ రాజన్న, ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, సహకరించిన రక్తదాతలకు, సభ్యులకు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్లో 50% రాయితీ ఇవ్వాలి

### టీయూడబ్ల్యూజే ఐజేయు

నిజామాబాద్ బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూన్ 13

జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు స్కూల్లో 50% రాయితీ ఇవ్వాలని కోరుతూ నిజామాబాద్ డిఇఓ దుర్గాప్రసాద్ కు టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కమిటీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. డిఈఓ దుర్గాప్రసాద్ కు జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో రాయితీ కల్పిస్తున్నట్టుగా జీవో విడుదల చేయాలని యూనియన్ నాయకులు కోరారు . డీఈవో దుర్గాప్రసాద్ స్పందిస్తూ తక్షణమే దీనిపై కలెక్టర్ కు నోటీసు పెట్టి, జీవో విడుదల చేయడానికి కృషి చేస్తానని యూనియన్ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద బాలాజీ, జాతీయ నాయకుడు చింతల గంగాదాసు, కోశాధికారి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవరెడ్డి పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక కామారెడ్డి జిల్లా.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 13

మత సామరస్యానికి ప్రతీక కామారెడ్డి జిల్లా అని, ఇక్కడ ప్రజలు కుల మతాలకతీతంగా శుహృద్భావ వాతావరణంలో పండుగలను జరుపుకునే సాంప్రదాయం ఎంతో సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్న శాంతి కమిటీ సమావేశంలో ఎస్పీ సింధు శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ., ఈనెల 17న బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థన స్థలాలు, వర్ధశాలల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని మున్సిపల్ కమిషనర్ ను, జిల్లా పంచాయతీ అధికారులను సూచించారు. నిబంధనలకు అక్రమంగా పశువులను తరలిస్తున్న తమ దృష్టికి వస్తే, అట్టి సమాచారాన్ని పోలీసులకు చేరవేయాలని యువతకు సూచించారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వివిధ వాహనాలలో పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాథం కలగకుండా పశువైద్యాధికారులు ధ్రువీకరించిన వాటిని నిర్ధారించిన ప్రాంతాలలో పశువుల జరిపాలన్నారు .వ్యర్థ పదార్థాలను, వర్షాల నుండి డంప్యాడ్ కు తరలించుటకు సానిటరీ ఇన్స్పెక్టర్ల ద్వారా అవసరమైన ప్లాస్టిక్ బ్యాగు అందించాలని కలెక్టర్ తెలిపారు. డంప్ యార్డుల వద్ద గుంత తీసిన వ్యర్థాలను పూడ్చాలని, లేకుంటే దుర్వాసనతో పాటు రోగాలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నెల 17 నుండి 19 వరకు ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగకు విద్యుత్ సరిగా ఉండేలా చూడాలని, మంచినీటిని సక్రమంగా సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తుల పట్ల, అసత్య వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హితవు పలికారు. సింధు శర్మ మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణా అరికట్టుటకు ఐదు చెక్పోస్ట్ ల వద్ద గట్టిగా నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిబంధనలకు లోబడి వాహనాలలో పశువులను తరలిస్తున్నారా? ఓవర్ లోడ్ తో వెళ్తున్నాయా అని తనిఖీలు చేయాలన్నారు. అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, వాహనాలను అడ్డగించరాదని సంఘాలకు, యువకులకు సూచించారు. సంతల వద్ద పశువులను పరిశీలించి సర్టిఫికెట్ ఇవ్వాలని పశువైద్యాధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, ఆర్డీవోలు రంగనాథరావు, రమేష్ రాథోడ్, జిల్లా పరిషత్ సమగ్రత శాఖ అధికారి సింహారావు, డిపిఓ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ దయానంద్, డిఎస్పీలు, మున్సిపల్ అధికారులు, కమ్యూనిటీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 13

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగృహంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గురువారం రోజు ఆయన స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ., కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. కామారెడ్డి పట్టణంలో వర్షాకాలంలో తాగునీటి ఇబ్బందులు తీవ్రంగా ఉంటాయని, ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తో సమీక్ష జరిపినట్లు ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కామారెడ్డి పట్టణంలోని పలు సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి కామారెడ్డి నియోజకవర్గానికి ఇప్పటివరకు మంజూరు చేసిన నిధులు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పట్ల షబ్బీర్



అలీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా గోదావరి జలాల తరలింపు ప్యాకేజ్ 2021, 22 త్వరగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనుల విషయంలో ఆయన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు.

## వెల్లుట్ల లో గాలి వాన బీభత్సం.

ఎల్లారెడ్డి, 13 జూన్, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండలం లోని వెల్లుట్ల గ్రామంలో గురువారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించాయి. భారీ ఈదురు గాలులు రావటంతో విఠలేశ్వరుని ధర్మశాల పై భాగం తో పాటు గ్రామంలోని వడ్ల లక్ష్మణ్ కొట్టం పై రేకులు గాలికి కొట్టుకుపోయాయి. చెట్లు విరిగి నేలకొరిగాయి. కరెంటు తీగలు తెగిపోవడం, పూరి గుడిసెలు లేచిపోవడం, తీవ్ర గాలులతో పాటు వర్షం కురుస్తోంటే వెల్లుట్ల గ్రామ ప్రజలల్లో అలజడిని సృష్టించాయి.



